## క్లుప్తంగా

### వేతనాలు ఇవ్వకపోతే ఎలా?



మహమ్మదాబాద్: ఏడాదిగా కార్మికులకు వేతనాలు ఇవ్వకపోతే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి ప్రశ్నించారు. శుక్రవారం మహమ్మదాబాద్ పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టగా.. మద్దతు ప్రకటించి సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. కార్మికులకు 12 నెలల వేతనం ఇవ్వాల్సి ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికయినా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి వెంకటేష్, మండల అధ్యక్షుడు శివరాములు తదితరులు పాల్గొన్నారు.

### 21న వర్గీకరణపై సభ

జడ్చర్ల టౌన్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును ఆహ్వానిస్తూ ఈ నెల 21న నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో విజయోత్సవ సభను నిర్వహించనున్నారు. ఈ మేరకు సభను జయప్రదం చేద్దామని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిరసనోళ్ల బాల్‌రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. బాలనర్సింహులు, నాగులు, లక్ష్మణ్, దత్తు, ప్రవీణ్, ఉపేంద్ర, సురేందర్ పాల్గొన్నారు.

### ఘన నివాళి

నవాబుపేట: మండల కేంద్రానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు మల్లెపాగ వెంకటయ్య(85) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం ఆయన అంత్యక్రియలకు ఎంఈఓ రాజునాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరయ్యారు. సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు నివాళి అర్పించారు.

### అధికార ప్రతినిధిగా రేఖ

జడ్చర్ల టౌన్: బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా జడ్చర్లకు చెందిన గోగికార్ రేఖను నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం నియామకపు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేఖ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని ప్రకటించారు. ఆమెను బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతి అభినందించారు.

### రెండు ఇళ్లలో చోరీకి యత్నం

జడ్చర్ల: బాదేపల్లి పట్టణంలో సిగ్నల్‌గడ్డ-నేతాజీ చౌరస్తా ప్రధాన రహదారిని అనుసరించి గురువారం రాత్రి తాళం వేసిన రెండు ఇళ్లల్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. విజయ్‌కుమార్, లక్ష్మణ్‌లకు సంబంధించి పక్క పక్కనే ఉన్న ఇళ్లకు తాళం వేసి ఊరెళ్లడాన్ని గమనించిన దొంగలు తాళాలను విరగ్గొట్టి లోపలికి ప్రవేశించారు. అయితే ఇంట్లో ఎలాంటి విలువైన వస్తువులు లేకపోవడంతో ఏమీ పోలేదన్నారు. శుక్రవారం ఉదయం ఇళ్ల తాళాలు విరగ్గొట్టి ఉండడాన్ని గమనించిన పక్క ఇంటి వారు యజమానులకు సమాచారం ఇచ్చారు. కాగా ఇళ్లలో దుస్తులు, తదితర వస్తువులను చిందర వందర చేసి వెళ్లినట్లు గుర్తించారు.

### ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి



గండీడ్: ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు తమవంతుగా కృషి చేయాలని ఏఎంఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కొండారెడ్డిపల్లి, ఆశిరెడ్డిపల్లి, వెన్నాచేడ్ ఆదర్శ పాఠశాలలను తనిఖీ చేశారు. మూడు, ఆరు, తొమ్మిదో తరగతి విద్యార్థుల ఎన్ఏఎస్(నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) పరీక్ష ప్రశ్నపత్రాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. మెను ప్రకారం భోజనం పెట్టాలని ఏజెన్సీ వారికి సూచించారు.

### భూ రికార్డుల పరిశీలన



జడ్చర్ల: కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భూ రికార్డులను పరిశీలించారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గాడి దేవరాజ్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సమాచారం హక్కు చట్టం ప్రకారంగా ప్రభుత్వ కార్యాలయాలలో సంబంధిత రికార్డులను పరిశీలించే అధికారం ప్రజలకు ఉందన్నారు. జిల్లా ఇంచార్జీ అనిల్‌కుమార్, కోఆర్డినేటర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి..

రాజాపూర్: చొక్కంపేట్ అభివృద్ధికోసం కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు మంచాల నర్సింలు, తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిని మండల అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రకటించారు. త్వరలోనే చేరిక ఉంటుందని వివరించారు. మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, రాములుగౌడ్ పాల్గొన్నారు.

# క్రీడల్లో సత్తాచాటాలి..



గండేడ్‌లో విద్యార్థులకు బహుమతి ప్రదానం చేస్తున్న తహసీల్దార్ నాగలక్ష్మి



మిడ్జిల్‌లో కబడ్డీ పోటీలు

గండేడ్: క్రీడాకారులు మండల స్థాయికే పరిమితం కాకుండా ఉత్తమ స్థాయికి ఎదగాలని మండల తహసీల్దార్ నాగలక్ష్మి, ఏఎంఓ శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎస్‌జీఎఫ్ అండర్ 14, అండర్ 17 మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలకు హాజరై మాట్లాడారు. తహసీల్దార్ నాగలక్ష్మి ముఖ్య అతిథిగా బహుమతి ప్రదానం చేశారు. విశ్వభారతి కళాశాల కరస్పాండెంట్ సుదర్శన్ రావు, జీహెచ్ఎం జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: మూసాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శెట్టిశేఖర్ పోటీలను ప్రారంభించారు. హెచ్ఎం రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్: గెలుపోటములను సమానంగా స్వీకరించాలని మిడ్జిల్ ఉన్నత పాఠశాల జీహెచ్ఎం సరస్వతి అన్నారు. శుక్రవారం ఎస్‌జీఎఫ్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఎస్‌జీఎఫ్ జిల్లా చైర్మన్ శారద, సింగిల్‌విండో వైస్ చైర్మన్ అల్వాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గౌస్, హెచ్ఎం సుధాకర్, వెంకటయ్య, బాల్‌రామ్, కవిత, తదితరులు పాల్గొన్నారు. వాలీబాల్ పోటీల్లో అండర్-17 విభాగంలో సెయింట్ మేరీస్ మొదటి, ద్వితీయ వస్పుల, కబడ్డీ మొదటి స్థానంలో మిడ్జిల్ ఉన్నత పాఠశాల, ద్వితీయ వస్పుల నిలిచాయి. అండర్ 14 వాలీబాల్‌లో మిడ్జిల్ మొదటి, ద్వితీయ వస్పుల, ఖో-ఖోలో మిడ్జిల్ మొదటి స్థానంలో నిలిచినట్లు పీఈటీలు తెలిపారు.

## బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



ప్రసంగిస్తున్న అదనపు న్యాయమూర్తి ముద్దశీర్

జడ్చర్ల టౌన్: బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్చర్ల అదనపు కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ ముద్దసీర్ సూచించారు. పట్టణంలోని బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. బాలికలు చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని, వాటిని ఉపయోగించుకుని తమను తాము కాపాడుకోవాలన్నారు. ఏది మంచో ఏది చెడో తెలియని వయసులో ఉన్న బాలికలు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా చట్టాలు తెలిసినట్లయితే తమను తాము కాపాడుకోగలుగుతారన్నారు. ముఖ్యంగా బాలికల కోసం పోక్సోచట్టం ఉందని, ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య, న్యాయవాదులు మాలిక్‌షాకీర్, విశ్వేశ్వర్, రాములు, పురుషోత్తం, కళాశాల ప్రిన్సిపల్ కె.రాధ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పాల బిల్లుల కోసం ఆందోళన



పాలు పారబోస్తున్న పాడిరైతులు

రాజాపూర్: విజయ డైరీకి పాలుపోసి నెలలు గడుస్తున్నా తమకు బిల్లులు ఇవ్వడం లేదంటూ శుక్రవారం మండల కేంద్రంలోని జాతీయరహదారిపై రాయపల్లి, ఈద్గాన్‌పల్లి, చెన్నవెల్లి తదితర గ్రామాల పాడి రైతులు ఆందోళన చేపట్టారు. అధికారులు బిల్లులు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై పాలు పారబోసి నిరసన తెలిపారు. సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు కొప్పెరి బచ్చిరెడ్డి, నాయకులు శ్రీశైలంయాదవ్, సున్నపు శ్రీనివాస్ తదితరులు మద్దతు పలికారు.

## ఏచూరి మరణం తీరని లోటు



నివాళి అర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క సీతారాం ఏచూరి అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఏచూరి సంతాప సభ నిర్వహించారు.

మహబూబ్‌నగర్ రూరల్: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజలందరికీ తీరని లోటు అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. శుక్రవారం దివిటిపల్లి డబుల్ బెడ్‌రూం శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఖాదర్, గడ్డమీది గోపాల్, హాజీ బాయ్ పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: పట్టణంలో సీపీఎం మండల కార్యదర్శి జగన్, తెలుగు సత్తయ్య, లక్ష్మీదేవి, మున్నా, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: మండలంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గుండుమల్ల నర్సింలు, సహాయ కార్యదర్శి బాల్‌రెడ్డి, రాజు, అంజిలయ్య, కేశవులు, లాలయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

హన్వాడ: మండలంలో కార్యదర్శి లక్ష్మయ్య, నాయకులు నర్సింలు, మాణిక్యం రాజు పాల్గొన్నారు.

### బుద్ధుడి మార్గంలో పయనిద్దాం



హన్వాడ: గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో పయనిద్దామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బుద్దారంలో యూపీఎస్ పాఠశాలకు 'బుద్దాస్ ఇంటర్నేషనల్ అసోసియేషన్' సౌజన్యంతో డబుల్ డెస్క్ బెంచీల పంపిణీకి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తహశీల్దార్ కిష్టునాయక్, ఎంపీడీఓ యశోద, మండల అధ్యక్షుడు మహేందర్, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా నాగినోనిపల్లికి చెందిన పార్టీ కార్యకర్త దశరథ్ ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.

### పకడ్బందీగా డ్రైడే


మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: పట్టణ పరిధిలోని మొత్తం 49 వార్డుల్లో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. మర్లులో అడిషనల్ కలెక్టర్ శివేంద్రప్రతాప్ పరిశీలించారు. పట్టణంలోని లబ్ధిదారులకు నేరుగా సబ్సిడీ గ్యాస్‌కు చెందిన ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.

జడ్చర్ల టౌన్: డ్రైడే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న డ్రైడే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కౌన్సిలర్లు బుక్కమహేష్, జ్యోతి, కమిషనర్ రాజయ్య, డా. సుదీప్‌లు ఉన్నారు.

### బేస్‌బాల్ పోటీలకు విద్యార్థులు

అడ్డాకుల: మండలంలోని కందూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి జూనియర్ బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైనట్లు జీహెచ్ఎం కురుమూర్తి, పీఈటీ నాగమణి తెలిపారు. 9వ తరగతికి చెందిన ఎం.ప్రసాద్, వంశీకృష్ణ, కార్తీక్ ఈనెల 14 నుంచి 16 వరకు నిర్మల్ జిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. అదేవిధంగా 9వ తరగతికి చెందిన శివ రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యాడని వివరించారు.

### ఓటరు జాబితా విడుదల



సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో శుక్రవారం ఓటరు జాబితాలను విడుదల చేశారు.

జడ్చర్ల మండలంలోని 45 గ్రామపంచాయతీల్లో ఓటరు జాబితా ప్రచురించినట్లు ఎంపీడీఓ విజయ్ కుమార్ తెలియజేశారు. ఏవైనా అభ్యంతరాలున్నట్లయితే శనివారం నుంచి ఈనెల 21 వరకు స్వీకరిస్తామన్నారు. 28న తుది జాబితాను ప్రచురిస్తామన్నారు. ఎంపీఓ సరోజ, సూపరింటెండెంట్ వెంకట్ ప్రసాద్‌లు పాల్గొన్నారు. గండేడ్‌లో ఎంపీడీఓ దేవన్న, సూపరింటెండెంట్ ప్రతాప్‌రెడ్డి , సీనియర్ అసిస్టెంట్ సత్యయ్య తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో తహసీల్దార్ నాగ్యానాయక్, ఎంపీడీఓ జయరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో ఎంపీడీవో ప్రభాకర్ వివరాలను వెల్లడించారు. దేవరకద్రలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

### నాయకుల ముందస్తు అరెస్టు

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటి వద్ద ఆందోళన చేయడానికి సమాయత్తం అవుతున్న తరుణంలో ముందుస్తుగా వారిని పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో.. మహమ్మదాబాద్‌లో రాంచంద్రారెడ్డి, భిక్షపతి, అశోక్‌రెడ్డి, సాబెర్, రంగయ్య ఉన్నారు. అడ్డాకుల, మూసాపేట మండలాల్లో పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ, తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్, శ్రీను, ఉన్నారు. నవాబుపేటలో సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ ఉన్నారు. భూత్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ గౌడ్, సత్యనారాయణ ఉన్నారు. దేవరకద్రలో మండల అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాల్‌రాజు, చల్మారెడ్డి ఉన్నారు.

### ఎమ్మెల్యేకు పరామర్శ

దేవరకద్ర: ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని శుక్రవారం దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఎమ్మెల్యే తండ్రి కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కోన రాజశేఖర్, రాంపాండు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్, కృష్ణయ్య, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

### చెరువులు, కుంటలు కాపాడాలని వినతి

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని చెరువులు, కుంటలు పరిరక్షించాలంటూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి నాయకులు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎమ్మెల్యే ఇప్పటికే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని, పరిష్కారం అయ్యే వరకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. నల్లకుంట విషయంలోనూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని పేర్కొన్నారు. తెలుగు సత్తయ్య, యాదగిరి ఉన్నారు.

### కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

జడ్చర్ల: స్థానిక అంబేద్కర్ కళా భవనంలో శుక్రవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పంపిణీ చేశారు. తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీపీలు నిత్యానందం, వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్ పాల్గొన్నారు.

**వినతి పత్రం అందజేత**

పూర్వ గ్రామ రెవెన్యూ సహాయకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వయస్సు 55 నుంచి 61 సంవత్సరాల మధ్య ఉన్న వీఆర్ఏలు 2500 మంది పదవీ విరమణ పొందబోతున్నారని, జీఓ నంబర్ 81ని సవరణచేసి న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

### ఉన్నత చదువులతోనే భవిష్యత్

భూత్పూర్: ఉన్నత చదువులతోనే ఉత్తమ భవిష్యత్ ఉంటుందని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సయ్యద్ యాకూబ్ ఖాన్ అన్నారు. అమిస్తాపూర్‌లోని సారిక టౌన్‌షిప్ మహాత్మా జ్యోతి బా పులే రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సూపర్‌వైజర్ ప్రమోద్, ప్రిన్సిపాల్ సుగుణశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రత్యేక జీఓ కావాలి

నవాబుపేట: మహిళ ఉపాధ్యాయులకు ఫ్యామిలీ కేర్ సెలవు, చైల్డ్ కేర్ సెలవు తదితరాలను .. వారు రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా వాడుకునేలా ప్రత్యేక జీఓ తీసుకుని రావాల్సిన అవసరం ఉందని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు భూపతిసింగ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. మండలంలో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు ప్రారంభించినట్లు వివరించారు. తీగలపల్లి నర్సింహులును జిల్లా కార్యదర్శిగా, రామకృష్ణను మండల వర్కింగ్ ప్రసిడెంట్‌గా, కోశాధికారిగా భీంరెడ్డిలను నియమించినట్లు ప్రకటించారు. నాయకులు శ్రీనివాస్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రమాకాంత్, సురేందర్ రెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు సర్వసభ్య సమావేశం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్(ట్రాప్రా)జిల్లా సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక డైట్ కాలేజీ మీటింగ్‌హాల్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉదయం 10 గంటలకు కార్యక్రమం ఉంటుందని అసోసియేషన్ జిల్లా నాయకులు రామదాసు, కిష్టయ్య, నరసింహ, రాజు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరు కానున్నట్లు వివరించారు.

### చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

చిన్నచింతకుంట: విద్యార్థులు మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్నరాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు టెలిమానస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి పరిస్థితులలో మానసిక ఒత్తిడికి లోను కావద్దని సూచించారు.

### విద్యార్థులకు కంటి పరీక్షలు

కోయిల్‌కొండ: మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే బృందం ఆధ్వర్యంలో డాక్టర్ తస్లీమ్‌బేగం, బీచుపల్లిగౌడ్‌లు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు హెచ్ఎం నర్సిములు తెలిపారు. పాఠశాలలో 40 మందికి పరీక్షలు చేసినట్లు పేర్కొన్నారు. ఏఎన్ఎం అన్నపూర్ణ, కవిత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



నవాబుపేటలో అయోధ్య గణపతి

## గణేశ్ మహరాజ్‌కీ జై



జిల్లా కేంద్రం పద్మావతీకాలనీలో భజనలు చేస్తున్న భక్తులు

సాక్షినెట్‌వర్క్: జిల్లావ్యాప్తంగా ఆయా చోట్ల గణపయ్య ప్రత్యేక పూజలు అందుకొంటున్నాడు. పాలమూరులోని స్థానిక కోయిల్‌కొండ ఎక్స్ రోడ్డులో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కౌన్సిలర్ నర్సింహులు, నాయకులు పాల్గొన్నారు. పద్మావతి కాలనీలో ప్రత్యేకంగా భజనలు చేశారు. అడ్డాకుల, మూసాపేట, కోయిల్‌కొండ మండలాల్లో నిమజ్జన వేడుకలు నిర్వహించారు.

వన్ టౌన్ సీఐ అప్పయ్య హనుమాన్ పురలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.



మూసాపేటలో వినాయకుడి ఊరేగింపు



జిల్లాకేంద్రంలో అన్నం వడ్డిస్తున్న వన్‌టౌన్ సీఐ అప్పయ్య



కోయిల్‌కొండ పెద్దవాగులో గణేష్ నిమజ్జనం



జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయం వద్ద..



మూసాపేటలో కోలాటాలు వేస్తున్న మహిళలు

### రీటెండర్‌లో రూ.41 లక్షలు



జడ్చర్ల: మున్సిపాలిటీ పరిధిలో మాంస వ్యర్థాల సేకరణ, తరలింపు ప్రక్రియకు సంబంధించి శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలంలో రూ.41 లక్షల ఆదాయం దక్కింది. చికెన్, మటన్, చేపల విక్రయ దుకాణాల వద్ద నుంచి వ్యర్థాల సేకరణకు వేలం నిర్వహించారు. బలరాముడు అనే వ్యాపారి టెండర్‌ను దక్కించుకున్నాడు. కాగా నెల 2న నిర్వహించిన టెండర్‌లో రూ.70.50 లక్షలు పలికిన విషయం విదితమే.. అయితే వేలంలో టెండర్ దక్కించుకున్న వ్యక్తి తదుపరి తాను టెండర్‌ను వదులుకుంటున్నట్లు తెలియజేశారు. దీంతో రీటెండర్‌ను శుక్రవారం నిర్వహించారు. అయితే గతం కంటే రూ.29.50 లక్షలు తక్కువ పలకడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### ఉపాధ్యాయుల పాత్ర కీలకం

దేవరకద్ర: విలువలతో కూడిన పరిజ్ఞానం అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని డీఈఓ రవిందర్ తెలిపారు. శుక్రవారం దేవరకద్రలో రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉత్తమ ఉపాధ్యాయులు డి.కవిత, శ్రీనివాసులు, రామేశ్వర్‌రెడ్డి, మల్లిక తదితరులను సన్మానించారు. ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస రావు, ఎంఈఓ జయశ్రీ, నోడల్ ఆఫీసర్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

### రెండు వార్డులుగా విభజించాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: దివిటిపల్లి డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నివాసముంటున్న ఓటర్లను రెండు వార్డులుగా విభజించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్థానికులు శివప్రసాద్‌రెడ్డి, గోపాల్, హాజీ, వెంకటేష్, కురుమూర్తి, మోహన్ పాల్గొన్నారు.

### ఖోఖో పోటీలకు ఎంపిక

కోయిల్‌కొండ: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థి ముసాయిబ్ అహ్మద్ రాష్ట్రస్థాయిలో ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ మొగులాల్ తెలిపారు. హెచ్ఎం వెంకటాజీ విద్యార్థిని అభినందించారు.

### సభ్యత్వ నమోదు

హన్వాడ: బీజేపీని బలోపేతం చేద్దామని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో సభ్యత్వ నమోదులో పాల్గొని మాట్లాడారు. మండల అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.

### కోయిల్‌సాగర్‌లో నిమజ్జనం ఏర్పాట్లు

దేవరకద్ర: కోయిల్‌సాగర్ ప్రాజెక్టు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం అధికారులు శుక్రవారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రాజెక్టు వెనుక వైపున విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాన్ని అధికారులు పరిశీలించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి, నాయకులు వెంకటేశ్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

### డ్రోన్‌తో మందుల పిచికారీ



మిడ్జిల్: కొత్తూర్‌లో దుందుభీ ఫార్మర్ సొసైటీ ఆధ్వర్యంలో చిన్న, సన్న కారు రైతులకు హైదరాబాద్‌లోని టీబీసీఏఆర్-ఐఐఎంఆర్ సమక్షంలో డ్రోన్ ద్వారా ఉచితంగా వరి, పత్తి పంటలకు మందులు పిచికారీ చేస్తున్నట్లు అధ్యక్షుడు వెంకటయ్య తెలిపారు. కొత్తూర్, మల్లాపూర్, బోయిన్‌పల్లి, వెలుగొమ్ముల, అయ్యవారిపల్లి గ్రామాల్లో కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఐఐఎంఆర్ శాస్త్రవేతలు గంగయ్య, శ్రీనువాస్‌బాబు, సువర్ణ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

### వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పలు మజీదుల ఎదుట శుక్రవారం జుమా నమాజ్ అనంతరం బిల్లు వల్ల జరిగే నష్టాన్ని ముస్లింలకు వివరించారు. బిల్లుకు వ్యతిరేకంగా కేంద్రానికి పంపే క్యూఆర్ బార్ కోడ్ గురించి అవగాహన కల్పించారు. బిల్లు జేపీసీలో సభ్యురాలిగా ఉన్న ఎంపీ డీకే అరుణ మాటలను ఖండిస్తున్నట్లు తెలిపారు. సంఘం అధ్యక్షుడు ఎం.ఎ.అలీం, బీఆర్ఎస్ నాయకులు షకీల్ ఖాన్, ఇమ్రాన్, అజహర్ తదితరులు పాల్గొన్నారు.